

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 209 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 25, జూన్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అధికారుల "వేధింపులకు" ఆకాశమే హద్దు?



**అహంకారపు అధికారం ముసుగులో అణిచివేతను కొనసాగిస్తున్నారు**

**మేమింతే మా పద్ధతి మారదూ అంటూ రుబాబు చలాయిస్తున్నారు**

**అవినీతి అక్రమార్కుల రక్షణ కోసం సామాన్యులను బెదిరిస్తున్న అధికారులు**

**ప్రభుత్వం కరుణించిన అధికారుల మొండితనం మామూలుగా లేదు**

**అక్రమాలను సక్రమం చేయడంలో బోలెడంత అవినీతి దాగుంటుంది**

**నిజాయితికి తగిన న్యాయం చేయాలంటే కూడా సతాయింపు దేనికొరకో అధికారులకే తెలియాలి**

**నిజాయితీపరులు కూడా అక్రమార్కులను వెంబడిస్తే ఇలాగే ఉంటది**

**ప్రభుత్వాల పరువు పోతున్న మాకేం సంబంధం లేదు. మేము చేసే పని ఒక్కటే అదే వేధింపులు**


**సామాన్యులను పిచ్చివాళ్లను చేసి ఆడుకుంటున్న అధికారులు**

**అధికారం చేతిలో ఉంటే ఎంతటి దుర్మార్గాల కైనా పాల్పడవచ్చా : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అధికారం అండగా ఉంటే ఎంతటి వారినైనా సతాయిస్తూ వేధింపులకు గురి చేయవచ్చుననే పద్ధతిని కొనసాగిస్తున్న అధికారుల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. అధికారం రాగానే మనలేదు మందిలేదు, మోసగించడం వేధించడం గొప్ప అనుకుంటున్నారన్నారు. నిజాయితీగా సహాయ పడాల్సిన పనుల్లో కూడా అధికారిక కార్యాలయాల చుట్టూ కావాలని వందలసార్లు తిప్పుకుంటూ అక్రమార్కుల మెప్పుకోసం అవినీతిపరుల గొప్పల కోసం అధికారులు అంతా తెగతాపత్రేయ పడుతూ అక్రమార్కులు పెడుతున్న కొర్వీలు ఆకాశరామన్నలాంటోల్లకు కూడా అర్థం కావడంలేదన్నారు. అధికారులంతా ఏకమై అల్పులను సామాన్యులను వేధించడం ఇబ్బందులకు గురిచేయడం మానసిక దాడులు చేస్తుండడం అణిచివేస్తుండడం లాంటివి కూడా ఒక ఆర్టులాగా భావిస్తున్నారన్నారు. ప్రభుత్వాల పరువు ఏమైపోయినా పర్వాలేదు గాని అక్రమార్కులను, అవినీతిపరులను ప్రశ్నిస్తే చాలు అధికారులు అంతా ఏకమై ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. అధికారంలో గొప్పదనం ఎప్పుడు చూపిస్తారో తెలియని గాని సామాన్యులకు ఏ పని కావాల్సి వచ్చినా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వందలసార్లు తిరగాల్సిందేనంటే ప్రజలు నెత్తినోరు మొత్తుకోవడాన్ని ఇటు ప్రభుత్వాలు అటు అధికారులు ఏమాత్రం పసిగట్టడం లేదన్నారు. అధికారులకు ఉపయోగకరమైన పనులలో నియమాలను పక్కన పెడుతూ మధ్యస్థ ఉత్తర్వులు ఏర్పాటు చేసుకొని పలు రకాలుగా లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వాల పరువు ఏమైపోయినా పర్వాలేదు గాని అక్రమార్కుల

- మిగతా 2లో..



# రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

**9 రోజుల్లో 9వేలకోట్లు ఖాతాల్లో జమ**

**దేశంలో గ్రీన్ రివల్యూషన్ ఘనత కాంగ్రెస్‌దే**

**రైతు భరోసా విజయోత్సవ సభలో డిప్యూటి సిఎం భట్టి**



2

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

**రైతును రాజు చేయడమే మా లక్ష్యం**

**వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం**

**9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ**

**కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం**

**సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే**

**బనకచర్లకు తలూపిందే కెసిఆర్...**

**దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి**

**రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగ ప్రసంగం**

2



# పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

**జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు**

**న్యూఢిల్లీ,జూన్24(జై భీమ్ న్యూస్) :**

రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మిత్రమా.. మరువలేని నేస్తమా

**మీ అకాల మరణం సమాజానికి తీరని లోటు**

**ఉమ్మడి వరంగల్ ఈనాడు బ్యూరో దత్తురెడ్డి అందరివాడు**

**కలం చేభూని కథనాలు రచించావు**

**సర్వ జనాంగానికి సాక్షంగా నిలిచావు**

**మర్చిపోలేని నీ చిహ్నాలతోకలకాలం మా మదిలో నిలుస్తావు**

**డాక్టర్ బరిగెల శివ**

**వరంగల్ (జై భీమ్ న్యూస్)**



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రముఖ పత్రిక ఈనాడు బ్యూరో జర్నలిస్టుగా పనిచేస్తూ హఠాత్ మరణం పొందిన దత్తురెడ్డి మృతి పట్ల జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ప్రగాఢ సంతాపం తెలిపారు. పత్రికా రంగానికి విలువనిచ్చే వ్యక్తిత్వం కలిగిన దత్తు రెడ్డి మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరం. చిరునవ్వుతో పలకరించే తన పలకరింపు కోసం తన కుటుంబ సభ్యులు ఎంతైతే మనోవేదన చెందుతున్నారో అంతే స్థాయిలో ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్టు కుటుంబీకులు మనోవేదన చెందుతున్నారు. జర్నలిజానికి వన్నె తేవడంలో దత్తురెడ్డి ఎనలేని కృషి చేశారు యవ్వన దశలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని ఒక వెలుగు వెలుగొందుతున్న దశలో హఠాత్తుగా అకాల మరణం పొందడం ఎంతో బాధను మిగిల్చింది. దత్తురెడ్డి కుటుంబానికి ఈనాడు సంస్థతో పాటు ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలు కూడా అండగానిలవాలని పూర్తిగా కోరినారు. దత్తురెడ్డి కుటుంబానికి భగవంతుడు శాంతి సమాధానం గ్రహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# అధికారుల "వేధింపులకు" ఆకాశమే హద్దు ?

మొదటి పేజీ తరువాయి

సన్నిహిత్యానికి అవినీతిపరుల సన్నిహిత్యానికి ఏమాత్రం డోకా లేకుండా వ్యవహరించడంలో మాత్రం అధికారుల తీరు ఆదర్శవంతంగా కనిపిస్తుందన్నారు.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి స్థాయి లాంటి నాయకులు ఆదేశించిన పనులకే న్యాయం జరగకపోతే స్థానిక నాయకులు, అధికారులు ఉండేందుకన్నారు.సునాయాసంగా మోసగించాలంటే అక్రమార్కులతో ఫైళ్లు రాయించాలని బహిరంగంగా వేధించాలంటే రాసిన ఫైళ్లను తిప్పి తిప్పి తప్పులు చేయాలన్నారు.అధికారమనే పదం మనిషి లోపల ఎంతటి అహంకారాన్ని, ఎంతటి తల పోగరును ఎంతటి వ్యక్తిగత స్వార్ధాన్ని ఎంతటి పదవి దాహాన్ని ఎంతటి అధికార వ్యామోహాన్ని ఎంతటి అవినీతిపరుల సన్నిహిత్యాన్ని ఎంతటి అక్రమార్కుల దోస్తానను పెంచి పోషిస్తాయో వేలల్లో చూడగలమన్నారు.అధికార పదవులకి న్యాయం చేయలేని అధికారులు ఊహించని స్థాయిలో కలరన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి లోలోపల బలంగా ఉన్నప్పటికీ బహిర్గతంగా దానిని వెలుగులోనికి తీసుకురావడంలో ఇటు నాయకులు అటు అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారన్నారు.ప్రధానంగా అధికారుల తీరు ప్రభుత్వానికి సానుకూలంగా ఉంటుందో వ్యతిరేకంగా ఉంటుందో ఏమీ పొంతన పడడంలేదన్నారు.అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్లనే ప్రభుత్వ వ్యవస్థలలో మార్పులు సంభవిస్తాయని అలాంటి మార్పుల వల్ల అధికారులకు ప్రభుత్వాలకు అధికారులను నియమించిన నాయకులకు గొప్ప పేర్లు వస్తాయన్నారు.ప్రస్తుతం నేటి దినాల్లో కొనసాగుతున్న అధికారదాహం ప్రభుత్వాల విలువలకు ప్రభుత్వాల కష్టపడుతునానికి ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మంచి పనులను సైతం వ్యతిరేక కోణంలో శాసిస్తున్నాయన్నారు.అధికారుల మొండి వైఖరితో సామాన్యులను వేధిస్తే దాని ఫలితంగా అక్రమార్కులతో అవినీతిపరులతో లాభాలు చేకూర్చబడతాయనే ఆలోచనను ఇకనైనా మానుకోవాలని సూచించారు.అధికారం అనేది ఎవరికి ఎప్పుడు శాశ్వతం కాదని దానిని అనుభవిస్తున్న పరిధిలో అనుభవిస్తున్న సమయంలో అధికారుల ప్రతాపం ఏమిటో చూపించి తీరాలన్నారు.ఎంత గొప్ప చేస్తే అన్ని మేల్లు పొందుకోగలమని సూచించారు.అవినీతిపరుల రక్షణ కోసం ఏకంగా అధికారులు ధర్నాలు చేసే స్థాయికి ప్రభుత్వ వ్యవస్థలు దిగజారే పరిస్థితులు ఏర్పడగలవేమోనని సామాన్యులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు.రహస్యంగా ఫోన్లలో అధికారం చెలాయించే అక్రమార్కులు ప్రతి ప్రభుత్వ వ్యవస్థలలో లేకపోలేదన్నారు.రాజకీయ నాయకుల అండ ఉంటే ప్రభుత్వ వ్యవస్థ నేంది సచివాలయాన్ని శాసించవచ్చుననే అహంకారపూరిత వ్యవహారాన్ని అద్దం పట్టినట్లు కొంతమంది అధికారులు బెదిరింపులకు దిగుతున్నారన్నారు.ప్రభుత్వ అధికారిక కార్యాలయాలలో అధికారుల వేధింపులు తట్టుకోలేక కిందిస్థాయి అధికారులే కాకుండా సామాన్య ఉద్యోగులు పోనుస పోతున్నారన్నారు.పనికట్టుకొని వ్యవస్థలను శాసించడానికి ప్రణాళికలను ఎంచుకొని వేధింపులు కొనసాగిస్తున్నార న్నారు.అధికారులు చేయుచున్న తప్పులను,అధికారులు కొనసాగిస్తున్న వేధింపులను కప్పిపుచ్చుకోవడానికి అధికార పదవులను అడ్డం పెట్టుకుంటున్నారన్నారు.వాటితోపాటు అధికార పదవుల్లో కొనసాగుతున్న ఉన్నత స్థాయి అధికారులను వాళ్ల వాళ్ల స్థాయిలో ఉపయోగించుకుంటున్నారన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు చేస్తున్న తప్పులు, ఉద్యోగులను పెడుతున్న ఇబ్బందులు,సహచర అధికారులపై పన్నుతున్న కుట్రలు అన్నిటిని బయటకు తీసుకురావాలంటే పోలీసు శాఖలో ఏసీపీ స్థాయి అధికారి కార్యాలయం.వైద్య శాఖలో డిఎం అండ్ హెచ్ఓ,సూపరింటెండెంట్ స్థాయి అధికారులు పాఠశాల విద్యాశాఖలో డిఈఓ స్థాయి కార్యాలయం,ఇంటర్ డిగ్రీ కళాశాలలో ఆర్జెడి స్థాయి లాంటి కార్యాలయం,విశ్వవిద్యాలయాలలో రిజిస్ట్రార్ స్థాయి అధికారిలాంటి కార్యాలయాలలో ప్రతి వారంలో ఒకరోజు గ్రీవెన్స్ నిర్వహించాలని తద్వారా అన్ని శాఖలలోని అధికారులు చేస్తున్నటువంటి సేవలు ప్రజా వ్యతిరేక విధానాలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో సహ ఉద్యోగుల వేధింపులు ప్రజల ఆరోగ్యాలకు భంగం కలిగించే విధంగా కొనసాగించబడుతున్న వైద్య సేవలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల సమస్యల పరిష్కారం పట్ల మార్గాలు చూపించబడే విధంగా చర్యలు చేపట్టవచ్చునని సూచించారు.పోలీస్ రెవెన్యూ మున్సిపల్ శాఖలలో ఉన్నతాధికారుల ప్రతి వారంలో ఒకసారి గ్రీవెన్స్ నడుస్తున్నప్పటికిని కిందిస్థాయి ప్రజల సమస్యలకు పరిష్కారాలు అనుకున్న విధంగా సాదించలేకపోతున్నాయన్నారు.పోలీసు శాఖలో నైతే కిందిస్థాయి అధికారులు కడుతున్న తప్పుడు కేసులపై సామాన్య ప్రజలు నేరుగా ఏసిపి స్థాయి లాంటి అధికారికి విన్నవించుకునే సదవకాశాలు లభిస్తాయన్నారు.విద్యా శాఖలలో ఉన్నత విద్యా శాఖలలో స్వయం ప్రతిపాదిక అధికారాన్ని దుర్వినియోగ పరుస్తున్న తీరు గ్రీవెన్స్ నిర్వహించడం వల్ల బయటకు వచ్చే ఆస్కారం ఉందన్నారు.ఏ ప్రభుత్వ శాఖలో చూసిన సామాన్య ఉద్యోగులే అవినీతి అక్రమాలను ఎదుర్కొంటూ చర్యలు అనుభవిస్తున్నారు తప్ప అక్రమ ఆస్తులు సంపాదించి అవినీతిని పెంచి పోషిస్తున్న అధికారులు ఎక్కువ శాతం చర్యల నుండి తప్పించుకుంటూ కిందిస్థాయి అధికారులను ఉద్యోగులను ఇరికిస్తున్నారన్నారు.కొన్ని శాఖలలో పై అధికారుల వేధింపులు భరించలేక కిందిస్థాయి ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయన్నారు.అన్ని శాఖలలో గ్రీవెన్స్ లు కిందిస్థాయి వరకు ఏర్పాటు చేస్తూ అవకాశం కల్పించినట్లయితే అధికారుల వేధింపులు అధికారుల అక్రమాలు అధికారుల అవినీతి అధికారుల సతాయింపు అధికారుల మోసాలు పక్కా బయట పడగలవన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా పరిపాలిస్తున్నప్పటికిని కిందిస్థాయి ప్రజలకు ప్రభుత్వ సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేరుతున్నాయా, చేరడంలేదా అనే విషయాలు కూడా ఎక్కువ శాతం ప్రజాక్షేత్రంలోనికి వచ్చే ఆస్కారం ఉందన్నారు.ఉన్నత అధికారులు ప్రభుత్వ ఆధారాలతో పాటు కార్యాలయాలకు సంబంధించిన ఆధారాలను గోప్యంగా ఉంచుతూ తప్పులకు అక్రమాలకు అవినీతి పనులకు పాల్పడుతుండడం వల్ల ప్రభుత్వ వ్యవస్థల విలువలు దిగజారి పోతూ క్షేత్రస్థాయిలో నిర్వీర్యం అవుతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొదట్లో ప్రగతి భవన్ పేరు మార్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా పాలన భవనంగా నామకరణం చేసిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతటి పకడ్బందీ గ్రీవెన్సు కొనసాగించిందో ఇప్పుడున్న సమయంలో కూడా అన్ని ప్రభుత్వ శాఖల్లో కిందిస్థాయి వరకు సమస్యల పరిష్కారం లభించే విధంగా గ్రీవెన్స్ లను ఏర్పాటు చేస్తూ అధికారుల ఆగడాలను అధికారులు అవినీతిని అధికారుల అక్రమాలను నియంత్రించే ప్రయత్నాలు చేస్తూ ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయడానికి పోలీస్ రెవెన్యూ మున్సిపల్ ఉన్నత శాఖలలో కొనసాగుతున్న గ్రీవెన్సు కిందిస్థాయిలో కూడా కొనసాగిస్తూ సామాన్యులకు అండగా నిలవాలని దానివల్ల ప్రభుత్వానికి గొప్ప పేరు రాగలరని సూచించారు.

# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

**రైతును రాజు చేయడమే మా లక్ష్యం**
**వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం**
**9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ**
**కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం**
**సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని**
**ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే**
**బనకచర్లకు తలూపిందే కెసిఆర్...**
**దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి**
**రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగ ప్రసంగం**



**హైదరాబాద్,జూన్24(జై భీమ్ న్యూస్) :**

రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంట్లలో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.



# రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

**9 రోజుల్లో 9వేలకోట్లు ఖాతాల్లో జమ**
**దేశంలో గ్రీన్ రివల్యూషన్ ఘనత కాంగ్రెస్‌దే**
**రైతు భరోసా విజయోత్సవ సభలో డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్,జూన్24(జై భీమ్ న్యూస్):**

దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించదగ్గ రోజు, ఈరోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రుజువు చేసుకున్నామని అన్నారు. 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో రూ. తొమ్మిది వేల కోట్లు వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహాను భావుడు రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్, రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్.. దేశంలో గ్రీన్ రెవల్యూషన్ తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని.. భూమి లేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పామన్నారు. రైతులకోసం బీఆర్ఎస్ ఏమీ చేయలేదని.. రైతులకు ఇవ్వాల్సిన అన్నింటినీ బంద్ చేసిందని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర నిధులు వేశారని ఆరోపించారు. చెప్పిన మాట ప్రకారం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని రైతులు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 'సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తున్నాము. ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రాజీవ్ గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాము. కొంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదు. నాడు మన్మోహన్ సింగ్ చేశారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం చేసింది. అప్పటి ప్రభుత్వాలు నెలల తరబడి రైతుబంధు అన్నారు. పూర్తిగా కూడా చేయలేదు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా వేశాము. కష్టాలు, ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేశాం. పాత పథకాలు ఏవీ తీసివేయలేదు. గ్రామీణ తెలంగాణ మా గుండెల్లో ఉంటుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్ష కోట్లు రైతులకు ఖర్చు చేశాం. మాకు ప్రజలు ఐదు సంవత్సరాలు ప్రజలు సమయం ఇచ్చారు. మేము ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి ప్రజల ముందుకు వెళతాం.' అని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

# కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**హైదరాబాద్,జూన్24(జై భీమ్ న్యూస్) :**

క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ నెల 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

**రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ**

**న్యూఢిల్లీ,జూన్24(జై భీమ్ న్యూస్):**

గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ ప్రక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గి÷డ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

# క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

**తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు**

**న్యూఢిల్లీ,జూన్24(జై భీమ్ న్యూస్):**

క్యాట్‌లో ఐఎఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.

# సంపాదకీయం

## హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తెలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్ధాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్దానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

**స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు**

**న్యూఢిల్లీ,జూన్(జై భీమ్ న్యూస్):**

కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్– ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# ట్రంప్ ప్రకటనపై సానుకూలత

**యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం**



**టెహ్రాన్,జూన్(జై భీమ్ న్యూస్):**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు. 'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించాయని చెబుతూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

## పాస్‌పోర్టు సేవల్లో అరుదైన గుర్తింపు

**రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు అవార్డు**

**ఉత్తమ సేవలకు గాను పోలీసులకు ప్రశంసలు**

**న్యూఢిల్లీ,జూన్24(జై భీమ్ న్యూస్):**

రాజధాని దిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం–2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024–25 మధ్య కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగశాఖ సహాయమంత్రి పవిత్ర ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరఫున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్'ను ప్రదానం చేసింది. జూలై 24, 2024న న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి స్వీకరించారు. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెంటా హాజరై గుర్తింపు పత్రాన్ని అందించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ధృవీకరణలు పూర్తిగా నిర్ణీత వ్యవధి 15 రోజులలోపు పూర్తయ్యాయి. వాస్తవానికి, తెలంగాణలో పాస్‌పోర్ట్ ధృవీకరణలకు తీసుకున్న సగటు సమయం 7 రోజులకు కూడా తగ్గిందనే ప్రశంసనీయమైన ఘనతను సాధించారు. ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, తెలంగాణ పోలీసులు స్వయంగా అభివృద్ధి చేసిన 'సత్యాపన్', 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌లు కీలక పాత్ర పోషించాయి. ఫేస్ రికగ్నిషన్, డేటా మ్యాచింగ్ టెక్నాలజీలతో కూడిన ఈ సిస్టమ్‌లు సీసీటీఎన్ఎస్, పాత పాస్‌పోర్ట్ దరఖాస్తు డేటా, ఇతర డేటాబేస్‌లతో సరిపోల్చడం ద్వారా దరఖాస్తుదారులకు ఏమైనా నేరచరిత్ర ఉంటే త్వరగా గుర్తించగలుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు తెలంగాణ పోలీసుశాఖ ఈ విషయంలో ఉత్తమ ప్రదర్శన కలిగిన రాష్ట్రాల జాబితాలో స్థానం దక్కించుకోవడం గర్వకారణం. ఇది పబ్లిక్ సర్వీసు పట్ల పోలీసుశాఖ చూపిన నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ మేరకు, 2024–25లో తెలంగాణ పోలీసులకు లభించిన ఈ జాతీయ గుర్తింపుపై, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్ని యూనిట్ల అధికారులను, ప్రత్యేక బ్రాంచ్ అధికారులను, సంబంధిత సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్రం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టి సారించింది.

## డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు, రవాణా చేసిన కఠినంగా శిక్షిస్తాం

**ఈగల్ చీఫ్ ,ఐజీ రవికృష్ణ హెచ్చరిక**

**విజయవాడ,జూన్24(జై భీమ్ న్యూస్):**

డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు, రవాణా చేసిన కఠినంగా శిక్షిస్తామని ఈగల్ చీఫ్ , ఐజీ రవికృష్ణ హెచ్చరించారు. ఏపీలో డ్రగ్స్‌కు చోటు లేదని స్పష్టం చేశారు. డ్రగ్స్ వెనుక ఎంతటి వారున్న ఎవరినీ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం సిద్దార్థ మెడికల్ కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఈగల్ చీఫ్, ఐజీ రవికృష్ణ, విజయవాడ డీసీపీ సరిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మీడియాతో మాట్లాడారు. గుంటూరులో జరిగే యాంటీ డ్రగ్స్ డే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటున్నారని తెలిపారు. ఈగల్ తరపున విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై వారికి వివరించామని ఐజీ రవికృష్ణ చెప్పారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈగల్ అడుగులు వేస్తోందని ఐజీ రవికృష్ణ ఉద్ఘాటించారు. గంజాయి, ఏండీఏంఏ డ్రగ్స్ వాడుతున్న వారిని గుర్తించి అరెస్టు చేస్తున్నామని అన్నారు. ఏండీఏంఏ డ్రగ్స్ తరలిస్తూ పట్టుబడిన వారిలో విద్యార్థులే అధికంగా ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా 1972 కాల్ చేయాలని అన్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ నుంచి యూనివర్సిటీల వరకు 45 వేల ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 7640 వరకు అవగాహన సద్సులు నిర్వహించామని తెలిపారు. మైగ్రేడ్ వర్కర్లను కూడా కలిసి వారికి కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. 34లక్షల మంది ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి వచ్చి ఉంటున్నారని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎవరైనా గంజాయి తెచ్చినా చర్యలు కఠినంగా ఉంటాయని ఐజీ రవికృష్ణ హెచ్చరించారు. ఏండీఏంఏ డ్రగ్స్ కూడా ఇటీవల పట్టుబడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. బ్యాక్ వర్డ్ లింక్స్, ఫార్వార్డ్ లింక్స్ కూడా కనిపెట్టి పూర్తిగా నిరోధించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. మత్తు పదార్థాలు రవాణా చేస్తే ఏడాది పాటు జైలుకు వెళ్లక తప్పదనే విషయాలను వివరిస్తున్నామని చెప్పారు. యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని తెలిపారు. ఏ విద్యార్థి డ్రగ్స్ బారిన పడినా.. అతనితో పాటు, ఆ కుటుంబం కూడా నష్టపోతుందని చెప్పారు. డ్రగ్స్ రవాణా చేస్తే భవిష్యత్‌లో వారి పాస్‌పోర్టు రద్దవుతుందని హెచ్చరించారు. ఈగల్ క్లబ్‌ల ద్వారా ప్రతి కాలేజీలో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పర్యావసనాలను కూడా వారికి వివరిస్తున్నామని ఐజీ రవికృష్ణ పేర్కొన్నారు.

# ఇరాన్–ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

**కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం**

**కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

**న్యూయార్క్,జూన్(జై భీమ్ న్యూస్):**

ఇరాన్–ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యుద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# ఆచార్య మాదిరాజు రంగారావుకు తెలుగు శాఖ శ్రద్ధాంజలి

**కేయు క్యాంపస్ : (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ లో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం ఆచార్యుడిగా పని చేసిన రంగారావుకు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ శ్రద్ధాంజలి ఘటించింది. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ మామిడి లింగయ్య మాట్లాడుతూ తెలుగు శాఖలో అధ్యాపకుడిగా ,పరిశోధకుడిగా మొదటి తరానికి చెందిన రంగారావు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దినాడని కొనియాడారు. ఖమ్మం జిల్లా మారుమూల పల్లెటూరు పండిత పురంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి ఉత్తమ పరిశోధకుడిగా, నిజాం కాలేజ్ విద్యార్థిగా ,అధ్యాపకుడిగా విశేష సేవలంచినాడు, కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్ మాట్లాడుతూ రంగారావు సాహిత్య సేవను తెలుగు శాఖకు చేసిన కృషిని గుర్తు చేశారు ,వారి వారసత్వాన్ని కొనసాగించాలని విద్యార్థులకు ప్రబోధించారు. బి ఓ ఎస్ డాక్టర్ మంతని శంకరయ్య నిరంతర కవితా ప్రవాహం స్వేచ్ఛ కవిత్వంగా వెలువరించి సాహితీ లోకంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు.డాక్టర్ కర్రె సదాశివ్ మాట్లాడుతూ సాహిత్య క్షేత్రంలో 1952 నుండి స్వతంత్ర, నవత ,భారతి, స్రవంతి ,జయంతి, వాంగ్మయి మూసి ,ఆంధ్రపత్రిక ,ఆంధ్రప్రభ, ఆంధ్రభూమిలో కవితలు సాహిత్య వ్యాసాలు నిరంతరం వెలువరించారు స్వేచ్ఛ కవిత్వంలో 48 గ్రంథాలు. పరిశోధన సమాలోచనంలో 15 గ్రంథాలు ,మొత్తంగా 68 గ్రంథాలు వెలువరించినారు. వీరి సుదీర్ఘ సాహితీ ప్రస్థానానికి సాహితీ లోకం ఒక ప్రత్యేకత ఉంది.1970 నుండి రసదుని సాహితీ పరిషత్తుకు వ్యవస్థాపకులు అధ్యక్షులుగా పనిచేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వీరి రచనలను గ్రంథాలయంలో భద్రపరిచింది వీరి సాహిత్యం పై ఒక సదస్సు నిర్వహిస్తే మంచిదని అభిప్రాయపడింది. డాక్టర్ ప్రభావతి దేవి, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రసాద్, నందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని దివంగత ఆచార్య మాదిరాజు రంగారావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.




# డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేటే మనందరి లక్ష్యం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా , ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొం దించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కర పౌరుడు భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఎసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 410వ రోజు అన్నదాన కార్యక్రమం




**వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా, రామన్నపేటకు చెందిన తల్లిదండ్రులు మార్త అమరావతి - రవి కుమారుడు మార్త రంజిత్, కుమార్తె మార్త మానస, కుమార్తెలు-అల్లుళ్ళు బాసాని రవితేజ - స్రవంతి, బింగి విజయ్ - మౌనిక సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 410వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్త రంజిత్, మార్త అమరావతి, మార్త రవి, మార్త మానస బాసాని రవితేజ, బాసాని స్రవంతి, బింగి విజయ్ , బింగి మౌనిక, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలోని సెరికల్చర్ విభాగం వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్న విద్యార్థులు



**హన్మకొండ జిల్లా జైభీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం సెరికల్చర్ విభాగం ఆధ్వర్యంలో సేంద్రియ సాగు ం ఒక ఆదర్శ వ్యవసాయ మోడల్ - "సేంద్రియ ఎరువుల వినియోగం నేల సారాన్ని మెరుగుపరచడంలో, పంట దిగుబడిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని కాకతీయ విశ్వవిద్యాలయం సెరికల్చర్ విభాగం స్పష్టం చేసింది. ఈ విభాగం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అభివృద్ధి చేసిన రెండున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రం, ఉదాహరణగా నిలుస్తోంది. విభాగానికి చెందిన మరియు డాక్టర్. కె. సుజాత, డాక్టర్. కనిజ్ ఫాతిమా నేతృత్వంలో విద్యార్థులు ప్రతిదినం వ్యవసాయ క్షేత్రంలో పాల్గొంటూ, సేంద్రియ సాగుపై ప్రాక్టికల్ శిక్షణ పొందుతున్నారు. వారు పర్యవేక్షిస్తున్న ప్రయోగాల్లో సేంద్రియ ఎరువులు, మల్బరీ ఆకుల దిగుబడి పెంపుతో పాటు, నేల తేమ నిలుపుదల మరియు పోషకాల లభ్యతను మెరుగుపరుస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయ పరిస్థితుల్లో ఇవి గొప్ప ఫలితాలను చూపిస్తున్నాయి అన్నారు. అదే విధంగా కంపోస్ట్ ఎరువు 10%-%15 టన్నులు ఎకరం. వర్మికంపోస్ట్: 2%-%3 టన్నులు, ఎకరం, సంవత్సరం. పొలంయార్డు మందం లేదా అదనపు కంపోస్ట్: 5%-%10 టన్నులు, ఎకరం పట్టు పురుగు బెడ్ రెఫ్యూజ్: వర్షాకాలం ప్రారంభంలో 1%-%2 టన్నులు, ఎకరం సిఫార్సు చేసిన సేంద్రియ ఎరువుల మోతాదులు అని తెలిపారు, వీటి ద్వార చాల ప్రయోజనాలు ఉంటాయి అని, ముఖ్యంగా నేల ఫెర్టిలిటీ మెరుగుదల, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, సూక్ష్మజీవుల చురుకుదల, మల్బరీ ఆకుల్లో ప్రోటీన్ శాతం వృద్ధి, నేల క్షీణత తగ్గింపు, రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గింపు, ఈ క్షేత్రం విద్యార్థులకు నేరుగా వ్యవసాయ అనుభవాన్ని అందిస్తూ, ఒక ఆదర్శ శిక్షణ మోడల్‌గా అభివృద్ధి చెందింది. ఇది విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన కలిగించే విలువైన వేదిక. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి ఇది దోహదపడే ప్రాజెక్టు అని డా. సుజాత, డా. కనిజ్ ఫాతిమా పేర్కొన్నారు. వారు తెలియజేసిన వివరాల ప్రకారం, విభాగం ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండున్నర ఎకరాల్లో మల్బరీ వనరులతో పాటు టస్సర్ సిల్క్ వన్ లింక్ కోసం అవసరమైన ఫుడ్ ప్లాంట్లు పెంచుతున్నారు. ఇందులో 7 నుండి 8 రకాల మల్బరీ రకాలు ఉన్నాయి. ఇదే సందర్భంలో వారు వెల్లడించినట్లు, 2010లో యూజీసీ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టు నిధులతో ఈ ఫీల్డ్‌ను అభివృద్ధి చేయడం జరిగింది. ప్రస్తుతానికి తెలంగాణ రాష్ట్రంలో సెరికల్చర్ రీసెర్చ్, రీరింగ్ యూనిట్స్, ఎం.ఎస్సీ సెరికల్చర్ కోర్సు నడుపుతున్న ఏకైక యూనివర్సిటీ కాకతీయ విశ్వవిద్యాలయం అని వారు పేర్కొన్నారు.

# నూతన ప్రాజెక్ట్ ఫెలోలతో వైస్ ఛాన్సలర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రుసా 2.0 ప్రాజెక్ట్ కింద మంజూరు చేయబడిన "సెంటర్ ఆఫ్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్స్" కు రీసెర్చ్ ప్రాజెక్ట్ ఫెల్లోలు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ను, సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట్రామ్ రెడ్డి తో కల్సి మర్యాద పూర్వకంగా కలిసారు, రుసా 2.0 లో భాగంగా ఐదు కేంద్రాలలో ఒకటిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సెంటర్ లో అధిక ప్రభావం చూపే మంచి జర్నల్స్‌లో మెరుగైన ఫలితాలను ప్రచురించడానికి, ఒరిజినల్ నాణ్యమైన పరిశోధనను నిర్వహించాలని వైస్ ఛాన్సలర్ ప్రాజెక్ట్ ఫెలోలకు సూచించారు, ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడానికి పరిశోధకులు రూసా మార్గదర్శకాలను అనుసరించాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సి.జే.శ్రీలత, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ పద్మజ, విభాగ అధిపతి డాక్టర్ మంజుల, డాక్టర్ నరేందర్, డాక్టర్ రాజు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ నర్సింహులు పాల్గొన్నారు.




# నర్సంపేట డివిజన్‌లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి

ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున




**వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

నర్సంపేట డివిజన్ లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలని ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డం నాగార్జున వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ కి కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే , అనధికారికంగా 09 ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హై స్కూల్ , విజ్డమ్ హై స్కూల్, మదర్స్ లాండ్ హై స్కూల్ , కేఎస్ఆర్ శ్రీఅభ్యాస్ హై స్కూల్, ఎస్.పి.ఎస్ హై స్కూల్ తదితరుల స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు.నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు , నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై డి ఈ ఓ సమగ్ర విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, విద్య శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డి .ఎస్. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు, జావాజి శ్రిజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు ఎరువుల గోదాంను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాంను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. గోదాంలోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అని అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు, ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి చేరే లోపు మృత్యు ఒడికి

**హైదరాబాద్,జూన్24(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. దైవ దర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా.. ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. నగరంలోని దబీపురకు చెందిన అమిత్ కరణ్-కృతిక దంపతులు కుటుంబసభ్యులతో కలిసి మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ మాత ఆలయానికి వెళ్లి ఆదివారం దర్శనం పూర్తి చేసుకున్నారు. మళ్లీ తిరిగి హైదరాబాద్‌కి వస్తుండగా.. సోమవారం కారు కూకట్‌పల్లిలో ఆగిపోయింది. వాహనం ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో కృతిక తన కుమారుడితో కలిసి కారు దిగింది. ఇంతలో వెనక నుంచి వచ్చిన బొలెరో వాహనం అతి వేగంగా వచ్చి ఆమెను బలంగా ఢీకొనడంతో ఆమె ఎగిరి కొంత దూరంలో పడింది. ఆమెను ఢీకొట్టిన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# ఈ నెల 29న ఇంటర్నేషనల్ డే ఎగేనిస్ట్ డ్రగ్ అబ్యూజ్ నిర్వహణ

**విశ్వవిద్యాయ జాతీయ సేవా పధకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ**

**హన్మకొండ జిల్లా భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పధకం, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హనుమకొండ సంయుక్త అద్వర్యంలో జూన్ 26 (గురువారం) ఉదయం 10.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ఇంటర్నేషనల్ డే ఎగేనిస్ట్ డ్రగ్ అబ్యూజ్ నిర్వహిస్తునట్టు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిదులుగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హనంకొండ చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కే. పట్టాభి రామారావు, వరంగల్ కమీషనర్ అఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ బార్ అసోసియేషన్ అద్యక్షులు పి. సత్యనారాయణ, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విచేస్తారని, ఈ కార్యక్రమ అద్యక్షులు, విశ్వవిద్యాయ జాతీయ సేవా పధకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొనాలని ఆయన కోరారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్...

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



మండలంలోని సింగారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నవారిని ఐనవోలు పోలీసులు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పస్తం శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఇద్దరినీ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 3100, 52 పేకాట ముక్కలను నగదు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ముగ్గురు తప్పించుకొని పోయారని వారిని కూడా పట్టుకుంటామన్నారు. ఈ మేరకు పల్లకొండ కుమార్ స్వామి తండ్రి మల్లేశం, బొల్లెపల్లి బిక్షపతి తండ్రి చంద్రమౌళి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**మామునూరు ఏసీపి వెంకటేష్**




**పర్వతగిరి, జై భీమ్ న్యూస్**

పర్వతగిరి మండలం కల్లెడ ఆర్డిఎఫ్ పాఠశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మామునూరు ఏసిపి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన యువత తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ వినియోగం సమాజంలో పెద్ద సమస్యగా మారిందని మాదక ద్రవ్యాలు ఎవరైనా అమ్మకాలు వినియోగం చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్ ఎస్సై ప్రవీణ్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు సిబ్బంది పాల్గొనడం.

# రైతు భరోసా సంబురాలు సీఎం, డిప్యూటీ సీఎం,మంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం,డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచాలు పేల్చి మండలంలోని నంది సెంటర్ నుండి రైతు వేదిక వద్దకు ర్యాలీగా తరలివెల్లి సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతు-నేస్తం విజయోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా విక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,ఐనవోలు మండల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కిసాన్ సెల్ నాయకులు, రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి







**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**
**ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**
**పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**
**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**
**లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**
**ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసిలో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, కూడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 23 లక్షలు ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. రాష్ట్ర మంత్రులు, జిల్లా పర్యటన సందర్భంగా ప్లాంటేషన్కు స్థలాలను గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. వానాకాలం సీజన్ లో ఎరువుల డిమాండ్ కు అనుగుణంగా గతంలో ఐదు వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయగా, ఈ సీజన్ కు సంబంధించి 6 వేల వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉందన్నారు, ఆయిల్ ఫామ్ నాలుగు వేల ఎకరాలు, 13 వందల ఎకరాలను ప్లాంటేషన్ ఏర్పరచడం జరిగింది. ఈ సమావేశంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ భాజపై, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిల ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు గారు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాల్పుల విరమణను అంగీకరించిన ఇజ్రాయిల్

**టెల్ అవీవి,జూన్(జై భీమ్ న్యూస్):**

పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలుపెట్టగా.. సీజ్ ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ వ్యసనం








**మాదక ద్రవ్యాల రవాణా అడ్డుకట్టుకు సమిష్టి కృషి అవసరం**
**సరదాగా అలవాటు పడి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**
**మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన**
**జిల్లా రెవిన్యూ అధికారి వైవి గణేష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**


మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతందని జిల్లా రెవిన్యూ అధికారి వైవి గణేష్ అన్నారు. మిషన్ పరివర్తన నషా ముక్త్ భారత్ అభియాన్ వారాంతపు కార్యక్రమాల్లో (20-26 జూన్) భాగంగా మంగళవారం రోజున మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్ఓ గణేష్ మాట్లాడుతూ నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్ బిస్కట్ రూపంలో పాఠశాల కళాశాల సమీపంలోని షాపుల్లో అమ్ముతున్నట్లు అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, వీటిపట్ల తల్లి తండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులను అప్రమత్తం చేయాలని అన్నారు. దేశ సంపదగా భావించే యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటిరాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అశాశ్విత ఆనందాలకు అలవాటు కన్నతల్లి తండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు. హనుమకొండ ఎసిపి నరసింహ రావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉన్నదని, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేయాలని టాస్క్ ఫోర్స్, నార్కోటిక్ విభాగం చర్యలు తీసుకుంటారని అన్నారు. టీజీనాబ్ ఎసిపి సైదులు మాట్లాడుతూ విలువైన జీవితాన్ని మాదక ద్రవ్యాల దుర్వినియోగం నాశనం చేసుకోవద్దని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియచేసారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ కె ప్రహసిత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సుల నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖాధ్వర్యంలో నిర్వహించి ప్రతి కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కేర్ అండ్ క్యూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవి కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ రవాణాపై నిరంతరం అవగాహన కల్పించాలని సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కృషి చేసి కన్నవారి కలలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్,ఎఫ్ఆర్వో రవి కృష్ణ, సఖి అడ్మిన్ పీ హైమావతి, జిల్లా మహిళా శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది స్వర్ణ , రజిత, తేజశ్విని, మానస, తదితరులు పాల్గొన్నారు, కాగా కార్యక్రమం అనంతరం మాదక ద్రవ్యాలు దుర్వినియోగంపై నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# డాక్టరేట్ సాధించిన గుగులోత్ రాజునాయక్

**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన డాక్టర్ రాజు నాయక్**
**విద్యార్థుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేసిన అనుభవం**
**రెండుసార్లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు**
**సాటి వాళ్లకు సహాయపడేమనస్తత్వం కలిగినోడు**
**డాక్టర్ రాజు నాయక్ ను అభినందించిన విద్యార్థి ఉద్యమ అధ్యాపక ఆచార్య మేధావులు**
**కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగ పరిశోధకులు గుగులోత్ రాజునాయక్ కు డాక్టరేట్ ప్రధానం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు గుగులోత్ రాజునాయక్, డాక్టరేట్ సాధించాడు గిరిజన జాతిలోమంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న డాక్టర్ రాజు నాయక్ స్వతహాగా స్వశక్తిగా ఉద్యమ స్ఫూర్తితో ఎదుగుతున్న తీరు కాకతీయ విశ్వవిద్యాలయంలో అభినందించబడినది. గ్రామస్థాయిలో తన తండ్రి: తారాసింగ్, గ్రామం: రామన్నగూడెం తండా, మండలం,: రేగొండ, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి కుచెందిన సాధారణ గ్రామస్థాయి తండా నుండి విద్యార్థి నాయకునిగా ఆపై పరిశోధకునిగా కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్రంలో "ఇంపాక్ట్ అఫ్ కమర్షియలైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ - ఇన్ తెలంగాణ ఏ స్టడీ ఇన్..." అనే అంశంపై లోతైన పరిశోధన కొనసాగించాడు.కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్. ఎ.వినాయక్ రెడ్డి గారి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను కాకతీయ


OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 52 /Ph.D./E1/KU/2025 Date: 20-06-2025

PRESS NOTE

Mr/Ms. Gugulothu Rajunayak, Research Scholar in Economics, Kakatiya University, Warangal, who has presented the thesis entitled "IMPACT OF COMMERCIALISATION OF AGRICULTURE IN TELANGANA - A STUDY" has been declared qualified for the Degree of Doctor of Philosophy (Ph.D) in Economics of Kakatiya University.

"By Order"

CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:

1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Social Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College , K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in Economics, K.U., Wgl.
8. The Head, Department of Economics, KU, Wgl.

యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్. కట్ల రాజేందర్ గుగులోత్ రాజునాయక్ కు డాక్టరేట్ ప్రకటించారు. అర్థశాస్త్ర విభాగంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, వివిధ జాతీయ సదస్సులలో సుమారు 9 ఆర్టికల్స్, జర్నల్స్ ను సమర్పించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్, సురేష్ లాల్, డా.రమేష్ పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీలో గత 15 సంవత్సరాలుగా అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు విద్యార్థి ఉద్యమంలో చాలా కీలకమైన పాత్ర పోషించి విద్యార్థి సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పోరాటం చేసేటటువంటి నాయకుడని, అంతేకాకుండా విద్యార్థి ఉద్యమాలలో కీలకంగా పని చేసి రెండుసార్లు ఖమ్మం ,వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో



నిలిచారన్నారు. మారుమూల తండాలో పుట్టి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి ఈరోజు అత్యున్నత చదువును పూర్తి చేసుకొని డాక్టరేట్ పొందడం చాలా గర్వకారణమని కాకతీయ యూనివర్సిటీ, విద్యార్థి , గిరిజన సంఘాలు శాలువా,బోకేలతో ఘనంగా సన్మానం చేశారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా ఎన్ఐటి పరిశోధకులు వినోద్ లోక్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ నాయక్, ఎల్బీ కళాశాల, పింగిలి కళాశాల ఉపాధ్యాయులు డా.సదానందం, డా. రామకృష్ణారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సుమన్ నాయక్, డా. వెంకటేశ్వర్లు,వెంకన్న నాయక్, రమేష్ నాయక్, సేవాలాల్ సేన మురళి నాయక్, అశోక్ నాయక్, ఆలోజి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

**ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం**
**ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ**

**ఏటూరు నాగారం. జై భీమ్ న్యూస్**

గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలనే ఉదేశ్యంతో మత్తుపదార్థాలకి,మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల, యువత చేతిలోనే ఉందని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మత్తు పదర్థాల నిర్మూలనా వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ విలేకరుల సమావేశం నిర్వహించారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా ఏటూరునాగారం సబ్ డివిజన్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్ తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.



# శ్రీ భద్రకాళి శాకాంబరి నవరాత్రి ఉత్సవాలకి మంత్రి కొండాకు ఆహ్వానం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో భూతల మణిద్వీపంలో విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో 15 రోజుల పాటు జరిగే శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఈ నెల 26 గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26 గురువారం రోజున అమ్మవారికి సహస్ర కలశాభిషేకం జరుగుతుంది. ఆ తర్వాత నిత్యాయాగం ప్రారంభమౌతుంది. ఈ యాగాన్నే తిథిమండల దేవతాయజనం అని కూడా అంటారు. మాసంలోని ప్రతి తిథికి జ్యోతిశ్శాస్త్రం ప్రకారం అధిదేవతలున్నట్లే వైదిక స్మార్త శక్తాద్వైత దక్షిణాచార సంప్రదాయాన్ని అనుసరించి ప్రతితిథికి కాళీక్రమంలో షోడశి క్రమంలో ఒక్కొక్క అధిదేవత ఉంటుంది. ఈ దేవతలను ఆరాధించడం వల్ల ప్రకృతి సమతౌల్యత దెబ్బతినకుండా ఉండటమే గాక సమస్త మానవాళి సుఖశాంతులతో సకలైశ్వర్యాది. సర్వ సౌభాగ్య సిద్ధిని పొందుతారని ఆగమ శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వదిహేను రోజులు ఉదయం కాళీ క్రమంలో సాయంకాలం శ్రీ (షోడశి) క్రమంలో ఈ నిత్యాయాగం అనగా తిథిమండల దేవతార్చన జరుగుతుంది. దానికనుగుణంగా ఉత్సవ మూర్తులలో గర్భాలయంలోని మూర్తికి కాళీ క్రమాన్ని అనుసరించి స్నపన మండపంలోని మూర్తికి షోడశీక్రమాన్ని అనుసరించి తిథిమండల దేవతా అలంకారాలు జరిపి పూజలు నిర్వహిస్తారు. అనేక మంది భక్తులు ఈ తిథిమండల దేవతా అలంకారాలను, అర్చనలను దర్శించడానికి ఆలయానికి వచ్చి అమితమైన ఆనందాన్ని పొందుతారు. ఆఖరి రోజు ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున అమ్మవారికి ఉపలభ్యమగు పలు విధములైన శాకములచే అమ్మవారిని శాకంభరిగా అలంకరిస్తారు. ఆ రోజు అమ్మవారిని దర్శించడానికి వేలాదిగా భక్తులు గుడికి పోటెత్తుతారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం ధర్మకర్తల మండలి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 24న ఆలయ ధర్మకర్తలు జారతి వెంకటేశ్వర్లు, తొగరు క్రాంతి, అనంతుల శ్రీనివాసరావు, ఎక్స్ ఆఫీషియో మెంబర్ పార్నంది నర్సింహమూర్తి, అర్చకులు టక్కర్లు సత్యం, కార్యనిర్వహణాధికారి శేషుభారతి హైదరాబాదులో తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ నివాసానికి వెళ్ళి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాలకు తప్పకుండా విచ్చేస్తానని మంత్రి హామి ఇచ్చారని ధర్మకర్తలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్ అవినీతి

**పేదలకు అన్యాయం జరిగితే ఊరుకోమని హెచ్చరిక**
**కాగజ్ నగర్ లో ప్రవీణ్ కుమార్ విస్తృత పర్యటన**
**పలువురి పరామర్శ,పండ్ల పంపిణీ**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్ :**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో, అవినీతి అక్రమాలు జరిగాయని,అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకుండా,లంచం ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అధికారులు గ్రామ స్థాయిలో సర్వే చేయకుండానే లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సి ఆధారంగా సెలెక్ట్ చేశామని చెప్పడం దారుణమన్నారు. ఇపుడు పేదల సమస్యలు కాంగ్రెస్ నాయకులు,అధికారులు తీరుస్తారా? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీరుస్తుందా? అని ప్రశ్నించారు. ప్రజలు ఓట్లు టెక్నాలజీకి వేయలేదని,రేవంత్ రెడ్డికి వేశామని అందుకే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కొమురం భీమ్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని వార్డు నెం.1లో గుంటూరు కాలనీ,ఎఫ్ కాలనీ మరియు డి కాలనీలో ఆయన పర్యటించారు. ఇళ్లు లేని పేద కుటుంబాలను కలిశారు. అర్హులైనా ఇల్లు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కందుల పుష్పలీల మరియు ఉషాదేవి ల పేర్లు మొదటి లిస్టులో వచ్చినప్పటికీ ఒంటరి మహిళ/ వృద్ధ మహిళ అనే కారణంతో చివరకు ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లేదా విధివిధానాల్లో ఎక్కడా ఒంటరి/ వృద్ధ మహిళలు అనర్హులని చెప్పలేదని స్పష్టం చేశారు.కానీ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి అర్హులైన పేదలకు ఇళ్ల ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలన అని చెప్పి,ప్రజలను దోచుకొనే పాలనగా మారిందన్నారు. తక్షణమే అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరుంచారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోలుకున్న బాలస్వామి కుటుంబాన్ని కలిశారు.మెరుగైన వైద్య సహాయం కోసం హైదరాబాద్ లోని డాక్టర్లతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపేయడంతో బాలస్వామి కూతురిని చదివించాలని,చదువు విషయంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హై బీపితో బాధపడుతూ మంచానికే పరిమితమైన దౌలత్ కుటుంబాన్ని కలిసి వైద్యఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు తాజ్ మహమ్మద్ బాబా,మాజీ కౌన్సిలర్ మిన్హాజ్,జాక్,యూత్ నాయకులు కాశిపాక రాజు,మహిళా నాయకురాలు వరలక్ష్మి,కమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాధ్యతే పోలీసుల లక్ష్యం

**సుబేదారి ఇన్స్పెక్టర్ .రంజిత్ కుమార్**



**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా , ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్లను సుబేదారి ఇన్స్పెక్టర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమేయడంలో ప్రతి పౌరుడు భాగస్వామ కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసులు వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712585114 ,871-268-5003 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్ఐలు మహేందర్ రెడ్డి మరియు రామారావు, జనార్దన్లు లు పాల్గోన్నారు.

# ఈనెల 26వ తేదీ నాటికి పీవీ విజ్ఞాన కేంద్రం పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తూ ఈనెల 26వ తేదీ సాయంత్రం నాటికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పీవీ విజ్ఞాన కేంద్రంలో తుది దశకు చేరుకున్న మ్యూజియం, అంపి థియేటర్, ఆర్ట్ గ్యాలరీ, ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను పర్యాటక, డిఆర్డిఏ, ఇతర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రాంగణంలో మొక్కలను నాటాలని, గ్రీనరీని సిద్ధం చేయాలన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. జిల్లాలో సరిపోను ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎరువులకు ఎలాంటి కొరత, ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. జిల్లా లో 17వేల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతున్నందున లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇంటి నిర్మాణ సామగ్రికి కావలసిన ఇసుక, కంకర, తదితర వనరులకు నిర్ణయించిన ధర ప్రకారం సరఫరా చేయాలని ఇప్పటికే సమావేశం నిర్వహించి తెలియజేసినట్లు పేర్కొన్నారు. తహసిల్దార్ ల ద్వారా లబ్ధిదారులకు ఇసుక కూపన్లను అందిస్తున్నామని, ఇసుక తీసుకునే లబ్ధిదారులు నలుగురైదుగురు ఒకేసారి తెచ్చుకున్నట్లయితే తక్కువ ఖర్చులో వస్తుందన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పర్యాటక శాఖ అధికారులు ధనరాజ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో లక్షలు సంపాదించాలన్న ఆశ

**హైదరాబాద్,జూన్24(జై భీమ్ న్యూస్):**

సాఫ్ట్వేర్ ఉద్యోగంతో వస్తున్న లక్షల జీతాలు సరిపోవంటూ డ్రగ్స్ అమ్మకాలకు దిగడంతో చేస్తున్న ఉద్యోగం ఊడింది. ఒకటికి రెండుసార్లు ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడి ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ప్రకాశం జిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి. వెంకట జగదీశ్వర్ రెడ్డి (25) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్ ను తీసుకు వెళ్తుండగా డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండీఎంఎ డ్రగ్స్, సెల్ ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీ వెల్ అనే సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ అక్కడే డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు.బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ అనే వ్యక్తి వద్ద రూ. 1500 ఒక గ్రాము చొప్పున ఎండీఎంఎ డ్రగ్స్ ను కొనుగోలు చేసి హైదరాబాదులో రూ. ఐదు వేల నుంచి రూ. 8 వేల వరకు గ్రామ చొప్పున అమ్మకాలు జరుపుతున్నాడు. ఈ మధ్యనే ఎండీఎంఎ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెల్లి కండిషన్ బెయిల్ పై బయటకు వచ్చాడు.

# సీపీఎం, న్యూడెమోక్రసీ నేతలతో సమావేశం

**ఎమ్మెల్సీ కవిత ఉద్యమానికి మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు**

**50 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడలేదు**

**కలెక్టరేట్లలో పెట్టేవి తెలంగాణ తల్లి విగ్రహాలు కాదు.. కాంగ్రెస్ తల్లి విగ్రహాలు**

**ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రవాణాను స్తంభింపజేసేలా రైల్ రోకో**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**







**హైదరాబాద్ జై భీమ్ న్యూస్ :**

బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతునివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఎంబీ భవన్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అడిక్ మెట్ లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్ఖ్స భవన్ లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామన్నారు. తమతో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందన్నారు. ఈ బిల్లును కేంద్రానికి పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదన్నారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని.. ఈ ఆందోళనకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని అన్నారు. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదన్నారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోదముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుందన్నారు.

**కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీ భవన్‌కు పంపిస్తాం..**

అధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను గౌరవ మర్యాదలతో గాంధీ భవన్ కు పంపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం మార్చుతోన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజామోదం లేదన్నారు.

**బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి : జాన్ వెస్లీ**

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి అన్నారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న ఉద్యమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైన డిమాండ్ అన్నారు. సామాజిక న్యాయం కోసం కవిత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రిజర్వేషన్లను పెంచి అసమానతలను తొలగించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. బీజేపీ ఎప్పటికీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగానే ఉంటుందన్నారు. మొన్నటి వరకు కులగణనను కూడా బీజేపీ వ్యతిరేకించిందని, ప్రజా ఉద్యమాలకు తలొగ్గి కులగణన చేయడానికి ముందుకొచ్చిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్రం నుంచి కేంద్రంలో ఉన్న ఇద్దరు మంత్రులు, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకులపై ఉందన్నారు. కేంద్రానికి వినతిపత్రాలు ఇవ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం కావొద్దని.. అన్నిపార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

**ఆరోపణలు కాదు.. రిజర్వేషన్ల పెంపు బాధ్యత తీసుకోండి : బొల్ల శివశంకర్**

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చిత్తశుద్ధితో ఉద్యమిస్తూన్న ఎమ్మెల్స కల్వకుంట్ల కవితపై ఆరోపణలు చేయడం కాదు .. పెంచిన రిజర్వేషన్లు అమలు చేయడానికి బాధ్యత తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ సూచించారు. రాజకీయ విమర్శలతో పబ్బం గడపాలనే ప్రయత్నాలతో బీసీలకు ఒరిగేదేమి లేదన్నారు. పదవి కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, సీపీఎం, న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్రమిత వ్యాధుల పై మెడికల్ క్యాంప్ అవగాహన సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలను సార ప్రాకారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ మండలంలో ధర్మరావుపేటలో మంగళవారం వైద్య శిబిరము డాక్టర్ సునీత ఎం.ఎల్.హెచ్.పి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్నీ డిప్యూటీ డెమో అనిల్ కుమార్ పరిశీలించి అవగాహన కల్పించినారు. సీజన్కు అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషితము గాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరినారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి డాక్టర్ సహాయముతో తగిన చికిత్సలు అందించి, గ్రామంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ, సిబ్బంది సహాయముతో ఇండోర్ స్ప్రే, అవుట్ డోర్ స్ప్రే పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సిబ్బందికి తెలిపి ,వారి సహాయం ద్వారా తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితము గడపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అవసరమున్న వారికి తగిన సేవలందిస్తున్న మాని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిహెచ్ఓ రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, గ్రామపంచాయతీ సెక్రెటరీ అనిత, ఆరోగ్య పర్యవేక్షకులు దామోదర్ రెడ్డి ,ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, కనక లక్ష్మీ, సుజాత, ఆశ కార్యకర్తలు సుజాత, చిట్టి, పద్మ, పవిత్ర ,గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య మొదలగు వారు పాల్గొన్నారు.





## రైతులతో కలిసి రైతు భరోసా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్


**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలోని రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి సాయాన్ని అందజేసిన సందర్భంగా హైదరాబాద్ నుండి రైతన్నకు భరోసా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు రాష్ట్రంలోని రైతు వేదికల నుండి పాల్గొన్న రైతులను ఉద్దేశించి మంగళవారం సాయంత్రం మాట్లాడారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదిక నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతన్నకు భరోసా కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాలను ములుకనూరు రైతు వేదిక నుండి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ములుకనూర్ సహకార సొసైటీ అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వీరేశం, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# విజయ్‌లో లవ్‌లో త్రిష... అంటూ పుకార్లు

ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.



# అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు


మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి ఐ/ం సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.



# మీనాకుమారి బయోపిక్‌లో కియారా అద్వానీ



బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మరో బయోపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనాకుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబావ్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరిం చేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్ఠాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.



# ధనుష్ ..మీరెంత మంచి వారో ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక

కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.